# ఎరువుల దుకాణాల్లో నాణ్యమైన మందులు విక్రయించాలి

**– మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి**



**జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఎరువుల నమూనాలు సేక రించి పరీక్ష నిమిత్తం ప్రయోగశాలకు నమూనాలు సేకరించి పంపించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్ష్యం ప్రకారం, ఎంపిక చేసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నమూనాలు సేకరించి సంబంధించిన ప్రయోగశాలకు పంపించడం జరుగుతుందన్నారు. రైతులకు అనుమతి పొందిన వాటిని మాత్రమే విక్రయించాలని తెలిపారు. అలాగే లైసెన్సు మరియు సంబంధించిన పత్రాలను అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు లైసెన్సు వివరాలు కనపడేలా ఉంచుకోవాలన్నారు. ప్రతి డీలర్ అమ్మే ప్రతి సరుకు నగదు బిల్లు రైతులకు ఇవ్వాలన్నారు. దుకాణాలను శుభ్రంగా ఉంచు కోవాలని స్టాక్ రిజిస్టర్‌లో రాసిన వివరాలకు గోడౌన్‌లో నిల్వ ఉన్న వివరాలకు సరిచూసుకోవాలని తెలిపారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 21 జనవరి 2023


# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం జగన్: ఎమ్మెల్యే

**గాలివీడు.జనవరి20 ప్రభాతవార్త**



వైద్య రంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గాలివీడు మండలం గరుగుపల్లిలో విలేజ్ క్లినిక్ నూతన భవనం ప్రారంభంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో బీఎస్సీ నర్సింగ అర్హత కలిగిన మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్‌లను నియమించారన్నారు. ఈ క్లీనిక్‌లో 12 రకాల వైద్య సేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.స్రవంతిరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు**



**కడప, జనవరి 20 ప్రభాతవార్త :**

రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొం దించాలని కలెక్టర్ విజయ్ రామరాజు జిల్లా వ్యవసాయ సలహా మం డలి సభ్యులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడి యో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ సాయికాంత్ వర్మ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాల కారణంగా గత ఖరీఫ్ లో సాధారణ సాగుబడి కంటే 135% అధికా కంగా సాగుబడిని పెంచగలిగామన్నారు. రబీ సీజన్లో సాగుబడికి అవసరమైన అన్ని రకాల నాణ్యామైన ఎరువులు, ఫెస్టిసైడ్స్ ను రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. పంట సాగుబడిలో విత్తనం మొదలు.. దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ జరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి దాదా పుగా రూ.85 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు.గ్రామాల వారీగా.. ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేసారు. సమావేశంలో రైతులు వెలుబుచ్చిన సమస్యలను అని విధాలా పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నా రు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడంలో మార్కెట్ కమిటీలు మూల స్తంభాల్లా పని చేయాలన్నారు. రైతుల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతొందన్నారు. . రైతు భరోసా పథకం ద్వారా సాగు విస్తీర్ణం పెరిగిందని ఇన్పుట్ సబ్సి డీ, ఇన్సూరెన్స్‌తో, పంట నష్టం వాటిల్లిన రైతులను ఆ పంట కాలాలు ముగియకముందే వారి ఖాతల్లో నగదు జమచేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అర్థం అవుతుందన్నారు. అనంతరం వ్యవ సాయ శాఖ ఆరు రూపొందించిన 2023 సంవత్సర డైరీలు, క్యాలెం డర్‌లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఉద్యానశాఖ డిడి మైఖేల్ రాజీవ్,"ఆత్మ" పిడి విజయకుమారి, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారద, సీఎంఎన్‌ఎఫ్ (ప్రకృతి వ్యవసా యం) డిపిఎం రామకృష్ణ, సివిల్ సప్లై మేనేజర్ సుబ్బారెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ అధి కారులు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ మోహన్‌రంగా....!!

**-నిబంధనలు పాటించని వాహనదారులు -కేసులు రాస్తున్న మారని వైనం**



**రాయచోటి.జనవరి20 ప్రభాతవార్త**

మనిషి జీవితంలో సెల్‌ఫోన్ కూడా ఒక భాగమైంది. ఒక్క నిమిషం చేతిలో సెల్‌ఫోన్ లేకుంటే ఏదో పోగొట్టు కున్నంతలా సమాజం మారిపోయింది. ఎక్కడ ఉన్నా ఏం చేస్తున్నా, జేబులో, చేతిలో ఫోన్ ఉండాల్సిందే. అవసరం ఉన్నా లేకున్నా వాటితోనే మాటలు, ఆటలు, నిత్యం సెల్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నా వాటి గురించి పట్టించుకునే వారే కరువ య్యారు. సెల్‌ఫోన్ వినియోగం భారీగా పెరిగిపోయింది. రాయచోటి పట్టణంలో రహదారుల్లో ప్రతి రోజు చోటు చేసు కుంటున్న సంఘటనల సజీవ సాక్ష్యం. ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా సెల్ మోహనరంగా అంటూ సాగిపోతున్నారు. మనిషి జీవితంలో సెల్‌ఫోన్ అతి ముఖ్యమైన భాగమై పోయింది. ఎంతగా అంటే సెల్ ఫోన్ డ్రైవింగ్ అతి ప్రమా దం అని తెలిసినా పోలీస్ అధికారులు కేసులు రాస్తూ వంద లాది రూపాయలు జరిమానాలు వేస్తున్నా భయపడడం లేదు. వాహన డ్రైవింగ్‌లో ఉన్నప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడొ ద్దని ప్రభుత్వం పలు విదాలుగా ప్రచారం నిర్వహిస్తున్న ప్పటికి వినే నాధుడే కరువయ్యాడు. సమయం సందర్బం లేకుండా సెల్ వినియోగం ముప్పు తెస్తుందన్న పట్టడం లేదు. కళ్ల ముందే ప్రమాదాలు జరుగుతున్నా మానటం లేదు. అంతలా మనిషి జీవితంలో సెల్‌ఫోన్ విడదీయలేనిది అయింది. వాహనం నడిపేటప్పుడు ఫోన్ మోగిందంటే చాలు వాహనం నిలుపుదల చేసి లేక పక్కకు తీసి మాటా డాలన్న కనీస ఆలోచన కూడా కొంతమంది ప్రయాణికులు చేయడం లేదు. ఇంటి దగ్గర కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారన్న సంగతి మరిచి యదేచ్ఛగా ప్రయాణంలో సెల్‌ఫోన్ వాడుతున్నారు. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడడం నేరమైన పట్టించుకోవడం లేదు. అధికారులు రాస్తున్న కేసులను బేఖాతరు చేస్తున్నారు. బైక్‌పై వెళుతూ మెడ కింద ఫోన్ పెట్టి రకరకాల విన్యాసాలు చేస్తూ చూ పరులను సైతం ఆశ్చర్య చకితులను చేస్తున్నారే తప్ప నియ మ నిబంధనలుకు విరుద్దంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్న సంగతి మరుస్తున్నారు. భద్రతా విషయంలో మనకు ఒకరు చెప్పాలా అని ప్రశ్నించుకు న్నప్పటికి మార్పు రానంత వరకు ఎటువంటి నియమ నిబం దనలేమి చేయలేవు అనిపిస్తోంది.

**అవగాహన ముఖ్యం:**

అయితే పట్టణంలో చోటు చేసుకున్న ప్రమాదాలకు సగ భాగం సెల్‌ఫోన్‌లే కారణం అని పోలీస్‌లు స్పష్టం చేస్తున్నా రు. అయితే చలానాలకు కాకుండా అవగాహన కార్యక్రమాలు చేపడితే మేలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. విద్యా సంస్థల వారిగా విభజిస్తూ ప్రభుత్వ సంబందిత విభాగాల సౌజన్యంతో అవగాహన కార్యక్రమాలు చేపడితే సత్ఫలితాలు వస్తాయంటున్నారు. అదే విధంగా కేసులు జరిమానాలు జైలు శిక్షలు వంటి విషయాలపై కూడా అవగాహన కల్పిం చాలంటున్నారు.

# తిరుమల దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తూ అనంతలోకానికి

**ఆగి ఉన్న లారీని టెంపో ఢీ**

**ముగ్గురు మహిళలు దుర్మరణం**



**చాపాడు, జనవర 20 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు-మైదుకూరు ప్రధాన రహదారి దిలిప్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలకు వెళ్తే ప్రొద్దుటూరు వైఎమార్ కాలనీకి చెందిన భక్తులు ఈ నెల 18వ తేది తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం ప్రొద్దుటూరు నుండి బయలుదేరి వెళ్ళారు. దర్శనానంతరం శ్రీకాళహస్తితో పాటు పలు దేవస్థానాలు దర్శించుకొని గురువారం తమ స్వస్థలాలకు బయలుదేరేందుకు అద్దెకు తీసుకున్న టెంపో వాహనంలో ప్రొద్దుటూరుకు బయలు దేరారు. శుక్రవారం తెల్లవరుజామున రెండు గంటల సమయంలో చాపాడు ప్రధాన రహదారి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర బొగ్గులోడుతో ఆగి ఉన్న లారీని టెంపో వాహనం ఢీకొనడంతో అందులోన కుదుముల ఓబులమ్మ, కుదుముల రామలక్ష్మతో పాటు అనూషాలు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. అందులో మిగిలిన ఎనిమిది మంది భక్తులకు గాయాలు అవగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో రామకృష్ణారెడ్డి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. జరిగిన సంఘటనై చాపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐకానిక్ బ్రిడ్జికి బదులుగా రోడ్ కమ్ బ్యారేజ్ నిర్మించాలి

**- 28న చలో సిద్దేశ్వరం, సంగమేశ్వరం - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**కడప కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త:**

సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ బ్రిడ్జికి బదులుగా రోడ్ కమ్ బ్యారేజ్‌ను నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 28న సిద్దేశ్వరం, సంగమేశ్వ రంలో ప్రజా పదం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీ యాలకు అతీతంగా సీమ నాయకులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు లేవాకు రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కడప సాయి బాంకెట్ హాల్లో రాయలసీమ ప్రజా ప్రదర్శన సమావేశం జరిగింది. విలేకరులతో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం జలాశయం వెనక జలాల ఆధారంగా నిర్మించిన పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమతో పాటుగా నెల్లూరు, చెన్నై తాగునీటి అవసరాలకు కాలువలను నిర్మించారన్నారు. కానీ ఈ కాలువ ద్వారా రాయలసీమకు అందించిన నీటి వాటా తక్కువే అన్నారు. విద్యుత్తు ఉత్పత్తి పేరుతో తెలంగాణకు, 69 జీవో కారణంగా కృష్ణ డెల్టాకు, అవసరాల పేరుతో నీటిని 823 అడుగుల స్థాయికి తోడేయడం కారణంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు నీరు అందక దిష్టిబొమ్మలా మిగిలిపో యిందని విమర్శించారు. శ్రీశైలం జలాశయం నిర్మాణం కన్నా ముందే సిద్దేశ్వర వద్ద కృష్ణా పెన్నా ప్రాజెక్టు నిర్మాణం కోసం 1951లోనే ప్లానింగ్ కమిషన్ అనుమతి ఇచ్చిందని తెలిపారు. నిర్మాణం జరిగి ఉంటే సీమకు నికరంగా 400 టీఎంసీలు అందుబాటులో ఉండేవని, ఏడాదికి 3 పంటలకు, లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని చెప్పారు. రాయలసీమ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రులు ఉన్నప్పటికీ సీమకు ఒరిగిందేమీ లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీమ ప్రాంతం నుంచి వలసలు అధికమయ్యాయని బాధను వ్యక్తం చేశారు. సీఎం జగన్ మంచి వ్యాపారవేత్తని, పరిపాలన సక్రమంగా లేదని ఎద్దేవా చేశారు. హైదరాబాదు, కల్వకుర్తి, నాగూర్ కర్నూల్, కొల్హాపూర్, సిద్దేశ్వరం, ఆత్మకూరు, నంద్యాల మీ దుగా జాతీయ రహదారిని 167కే కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించినట్లు చెప్పారు. సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ వంతెన ని ర్మాణం కోసం అనుమతులు ఇచ్చిందని కూడా చెప్పారు. ఐకా నిక్ బ్రిడ్జికి బదులుగా రోడ్డు కమ్ బ్యారేజీ నిర్మించాలని కోరా రు. ఈ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని పేర్కొ న్నారు. రోడ్ కమ్ బ్యారేజ్ నిర్మిస్తే సాగు, తాగునీటి అవస రాలతో పాటు ఇతర ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, వీవీ చలపతి, లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్, లేవాకు రామ్మోహన్‌రెడ్డి, పెసల సాంబశివారెడ్డి, రెడ్డిబాబు, రామసుబ్బయ్య, శాలివాహన, శోభా భాయి పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రభుత్వ భూములు గుర్తింపు వేగవంతం చేయండి

**-వచ్చే వారంలోగా 800 ఎకరాల అసైన్డ్ భూములు గుర్తించండి : కలెక్టర్ గిరీషా పిఎస్,**



**రాయచోటి, జనవరి20 ప్రభాతవార్త**

జిల్లాలోని గ్రామాలు, మండలాలలో ప్రభుత్వ అసైన్డ్ భూములు గుర్తింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఆర్డీవోలను, తహశీల్దార్‌లను ఆదే శించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో తహశీల్దార్ లు వారి వారి విధులు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాల న్నారు. ఇప్పటి వరకు అన్ని మండలాలలో అసైన్మెంట్ భూ ములు దాదాపు 500 ఎకరాలు గుర్తించడం జరిగిందని, వచ్చే వారంలోగా 800 ఎకరాల భూమిని గుర్తించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ విషయంలో అలసత్వం చూపితే సహించేది లేదన్నారు. రీసర్వే అంశంలో భాగంగా 40 గ్రామాలలో అన్ని మాడ్యూల్స్ పూర్తి కావడం జరిగింద న్నారు. 14 గ్రామాలలో ఒక మాడ్యూల్ 17 గ్రామాలలో రెండు మాడ్యూల్స్ పెండింగ్ ఉన్నాయని వీటిని వెంటనే పూర్తి చేయాలని సంబందిత తహశీల్దార్‌లను, రీ సర్వే అధి కారులను ఆదేశించారు. రీ సర్వేలో సాధారణంగా జాయింట్ ఖాతా, డిస్ప్యూట్స్, ఆక్రమణలు, పొజిషన్ మార్పులలో ఇ బ్బందులు, సమస్యలు తలెత్తుతాయని వాటిని ప్రత్యేక దృ ష్టితో పరిశీలించి రైతులతో సంప్రదించి పరిష్కరించాలని సూ చించారు. రీ సర్వే బృందం ఒకటి రెండు రోజులు ఆ గ్రా మంలోనే ఉండాలన్నారు. రీ సర్వే పూర్తయిన చోట ఏదేని కారణాల వల్ల ఇంకా భూ హక్కు పత్రాలు పంపిణీ చేయని గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకుని త్వరితగతిన భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగు తున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికి నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత తప్పకుండా రైతులతో సంతకా లు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సర్వే సిబ్బంది తహశీల్దార్ లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని నిర్దేశించిన కాల పరిమితిలోగా సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. జి ల్లాలో స్మశానాటికలు లేని ఎస్సీ కాలనీలకు వెంటనే స్మశాన వాటికలు ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలన్నారు. ఆమోదిం చిన బరియల్ గ్రౌండ్ సర్వే నంబర్‌లను ఆన్‌లైన్ చేసి మండ లాల వారిగా అడంగల్ కాపీని జిల్లా కేంద్రాలనికి పంపించాల న్నారు. అనంతరం క్లరికల్ కరెక్షన్స్ ఆఫ్ మాడ్యూల్స్ డిజిటల్ సిగ్నేచర్ ప్రగతిపై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీవోలు రంగస్వామి, మురళీ, అన్ని మండలాల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# రబీ ఈ క్రాఫ్ బుకింగ్ పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలి

**-పంట నమోదు చేసుకునే రైతులందరికి ఈ కేవైసి రసీదులను అందజేయాలి**

**-జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజాం సుకుమార్ రెడ్డి**

**-జిల్లాలో చిరుదాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయండి**

**-జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా**



**రాయచోటి, జనవరి20 ప్రభాతవార్త**

రబీ ఈ క్రాఫ్ బుకింగ్ ప్రక్రియను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసా సలహా మండలి చైర్మన్ పంజాం సుకుమార్‌రెడ్డి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజాం సుకుమార్ రెడ్డి అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజాం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ఈ క్రాఫ్ బుకింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ క్రాఫ్ బుకింగ్ ద్వారా ప్రొక్యూర్మెంట్, ఇన్సూ రెన్స్, ఇన్పుట్ సబ్సీడి ఇవ్వడం జరుగుతోందని, ఇందులో క్షేత్ర స్థాయిలో రైతులు ఏ పంట సాగు చేశారు, ఎన్ని ఎకరాల్లో వేశాలరు తదితర అన్ని రకాల వివరాలను నమోదు చేయాలన్నారు. రబీ సీజన్‌కు సంబందించి విత్తనాలు, ఎరువులు, పంట భీమా తదితర అంశాలపై సమావేశంలో చర్చించా రు. ఆర్బికేల ద్వారా రైతులకు కవాల్సిన సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అందించి జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ సంవత్సరం అంత ర్జాతీయ చిరుదాన్యాల సంవత్సరంగా ప్రకటించినందున రైతులకు చిరుదాన్యాలపై అవగాహన కల్పించి వాటి సాగును ప్రోత్సహించే విధంగా రైతులకు సూచనలు సలహాలు క్షేత్ర స్థాయిలో అందివ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ క్రాఫ్ బుకింగ్‌లో పాటించాల్సిన అంశాలు రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు లభ్యత తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. పట్టు పరిశ్రమ ద్వారా పట్టు గూళ్ల పెంపకానికి 5 నుంచి 6 లక్షల రూ పాయల వరకు సబ్సీడికి అవకాశం కలదని, ఇది మంచి లాభదాయకమైన పంట కావునా ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని నిర్ణయించారు. వ్యవసాయ అనుబంద శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేసి రైతాంగం యొక్క సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా అధి కారిణి ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటి సభ్యులు బోధషావలి, ప్రసాద్, రవికుమార్‌రెడ్డి, జిల్లా సిరికల్చర్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, డ్వామా పిడి మద్దిలేటి, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి**

**- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్**



**కడప క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:**

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదే శించారు. శుక్రవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫ రెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లా డుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమా దాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్ర మత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. మహిళలపై నేరాలు, రాబరీ, దకాయిట్ కేసుల్లో దర్యా ప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నా రు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాల న్నారు. 174 సీఆర్పీసీ (అనుమానాస్పద మృతి) కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా, నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. నిషేధిత గుట్కా, దేశీ అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఆర్‌సీ, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని పోలీసు అధికారులను ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**గాలివీడు, జనవరి20 ప్రభాతవార్త**



రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని వైఎ స్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మం డలంలోని గరుగుపల్లిలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని స్థానిక నాయకులుతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవ సాయ పరికరాలు ఇతరత్రా అన్ని గ్రామంలోనే అందుబాటు లో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కియోస్క్ ద్వారా రైతు తనకు కావాల్సిన వాటిని ఆర్డర్ చేస్తే 48 గంటల్లో సరఫరా చేస్తారన్నారు. రైతులుకు పెట్టుబడి ఖర్చు తగ్గించి సాగును లాభసాటిగా చేయడమే ముఖ్య ఉద్దే శ్యమన్నారు. ఆర్‌బికేలలో అమ్మే ఉత్పాదకాలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్నారు. ఈ కేంద్రాలలో కొన్న విత్తనం మొలకెత్తకపోయినా, పురుగు మందు పని చేయకపోయినా, రైతులకు పరిహారం ఇవ్వడం జరుగు తుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు. ఏడాదంతా రైతన్నల ఇంట సంక్రాంతి కళ ఉండడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేఖర్‌నాయక్, వైఎస్ఎంపిపి యుధుబూషణ్ రెడ్డి, సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి, కేశవరెడ్డి, జానకమ్మ, ఉమామహేశ్వరి, ఉపసర్పంచ్ గోపాల్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మైనార్టీల అభివృద్ధికి రూ.18లక్షలు ఎంపి నిధులు

**ఎమ్మెల్యే చింతలచే ముస్లిం మతపెద్దలకు అందచేత**



ముస్లిం పెద్దలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

**పీలేరు, జనవరి 20 ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గం కలికిరి మండలంలోని పలు మసీదులకు మంజూరుచేసిన రూ.43లక్షలు నిధులతో పాటు మరో అదనంగా ఎంపి నిదుల కింద రూ.18లక్షలను మైనార్టీ సంక్షేమం కోసం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈద్‌గాకు రూ.14లక్షలు, స్థల యజమానికి, మదీనా మసీద్‌కురూ.2.5లక్షలు, బీడికాలనీ మజీదుకు రూ.లక్ష, చెరువుముందరపల్లె రామాలయంకు రూ.50వేలు చొప్పున ఎంపి మిథున్‌రెడ్డి ఆదేశాల ప్రకారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ముస్లిం పక్షపాతిగా ఎన్నో ఏళ్ళుగా పెద్దిరెడ్డి కుటుంబం సహకరిస్తున్నారని ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఏపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమీషన్ ఛైర్మెన్ ఇక్బాల్ అహమ్మద్, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, కలికిరి మైనార్టీ నాయకులు వేంపల్లి బావాజి, వివిధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# హాఫ్ సెంచరీకి దగ్గరలో టమోటా ధరలు

**మదనపల్లె మార్కెట్‌లో ధర కిలో రూ.45**



విక్రయానికి సిద్దంగా వుంచిన టమేటాలు, మండలంలో తీగ టమోటాలను సాగుచేసిన దృశ్యం

**మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త**

టమోటాల ధరలు రానురాను బంగా రం కానున్నాయి. స్థానిక టమోటా మార్కె ట్‌యార్డులో శుక్రవారం రికర్డుస్థాయిలో టమోటాల ధర కిలో రూ.45లకు చేరిం ది. ప్రస్తుతం టమోటాలు వస్తున్న రైతులు రారాజులని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ఆరునెలలుగా ఈ ధరలు లేవని రైతులు తెలిపారు. ఇప్పుడు పలుకుతున్న ధరలు అమాంతంగా పెరి గాయన్నారు. టమోటాతోటలు వేయడంలో పశ్చిమానకు పెట్టింది పేరు. ఏప్రాంతంలో కూడా పండించనంతగా మద నపల్లె గ్రామీణ ప్రాంతాల్లో ఈ పంటను రైతులు అధికంగా సాగుచేయడం జరుగుతుంది. వ్యవసాయ పొలాలవద్ద వేసిన బోర్ల వద్ద టమోటా బాగా పండి ధరలు పలుకుతున్నాయి. 30కిలోల టమోటా బాక్సు ధర మునుపు వెయ్యి రూపాయ లు పలికిందంటే అబ్బో అనేవాళ్ళు గత రెండురోజులుగా 30 కిలోల బాక్సు మొదటిరకం టమోటా ధర రూ.1400కి చేర దంతో పలువురు ఆశ్చార్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ధరలు బాగా పలుకుతుండడంతో రైతుల్లో ఆశాభావం అధికమై ఇటీ వల నాటిన టమోటా తోటలు సరిగా పంట రాలేదని రైతులు అంటున్నారు. టమోటా ధరలు లేనపుడు పశువులకు వేయ డం, రోడ్లపై పోసి రైతులు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని నరసనలు వ్యక్తం చేయడం జరిగిన సంఘటలను ఉన్నాయి. పశ్చిమాన తీగటమోటాలు వేసి ఎక్కువగా పండించేవారు. టమోటా ధరలు పెరగడంతో టమోటా తోటలకు రసాయనిక మందులు అధికంగా వినియోగిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఏది ఏమైనా టమోటా పండిస్తున్న రైతులకు కనకవర్షం కురుస్తొందటున్నారు.

## గందరగోళంగా ఉపాధ్యాయుల పదోన్నతులు

**కడప ఎడ్యుకేషన్, జనవరి 21, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులకు ఇస్తున్న పదోన్నతులు రాష్ట్రంలో గందరగోళంగా మారాయని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్ విమర్శించారు. అలవెన్స్ లతో పదోన్నతుల ద్వారా పాఠశాల కేటాయించడం ఇదేమొదటి సారని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సవరించాలని ఇంక్రిమెంట్లు ఇచ్చి పదోన్నతుల ఫిక్సేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ప్రమోషన్లలో డైరెక్టర్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన 30% ఖాళీలకు ఇచ్చిన ప్లేస్‌మెంట్‌పై ఉపాధ్యాయులకున్న సందిగ్ధాన్ని ప్రభుత్వం తతీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. దీనిపై స్పష్టంగా రాష్ట్ర విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేయాలని, ఇవన్నీ కూడా పదోన్నతుల పోస్టులకే సంబంధించినవిగా పరిగణించడతాయనే స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరారు. 30% పదోన్నతుల స్పష్టత లేనందున కొంత మంది సీనియర్ ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరు కాలేదని తద్వారా వీరు నష్టపోయే అవకాశం ఉందని కావునా రాష్ట్ర విద్యాశాఖ తక్షణమే చర్యలు చేపట్టి వారికి జరిగిన అన్యాయాన్ని పూడ్చాలని కోరారు. లేకపోతే వీరు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని తెలిపారు. ఈ గందరగోళానికి తెరపడే విధంగా వెంటనే స్పష్టమైన మార్గదర్శకాలతో రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వు ఇవ్వాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:**



దువ్వూరుకు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జాతీయ రహ దారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడిపాడుకు చెందిన వెంకట చల మయ్య(59) అనే వ్యక్తి మృతి చెందాడు. గుడిపాడుకు చెందిన వెంకట చల మయ్య వ్యాపారం నిమిత్తం కర్నూలు జిల్లా చాగలమర్రి మోటారు సైకిల్‌పై తిరిగి గుడిపాడుకు పోతుండగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద మోటారు సైకిల్‌ను వెనక వైపు నుంచి కారు ఢీకొంది. దీంతో వెంకటచలమయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో వెంకట చలమయ్య కాలు, చెయ్యి నుజ్జు అయ్యింది. వెంటనే సంఘటనా స్థలాన్ని దువ్వూరు ఎస్సై రాఘ వేంద్రరెడ్డి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. బందు వుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన వైద్యాధికారులు

**దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:**



జిల్లాలో కేంద్ర నీతి అయోగ్ బృందం పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా వైద్య అధికారుల బృందం శుక్రవారం దువ్వూరు పీహెచ్‌సీని పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి నాగరాజు, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారి శశిభూషణ్‌రెడ్డి, వ్యాధినిరోధక టీకాల అధికారిణి మల్లేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు జాతీయ వైద్య కార్యక్రమాలను వంద శాతం అమలు చేయాలని, అంటువ్యాధుల నియంత్రణ, గర్భవతులు, బాలికలు, చిన్న పిల్లల నమోదు, వారికి అందించే వైద్యసేవలు, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, రికార్డుల నిర్వహణ వాటిని పరిశీలించారు. పెద్ద జొన్నవరం ఆరోగ్య ఉప కేంద్రాన్ని కూడా సందర్శించారు. వీరు వస్తున్నం దున వైద్యసిబ్బంది వైద్య సేవలు సక్రమంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య ఉప అధికారి చంద్రహాసరెడ్డి, ఖాజామొహిద్దీన్, మునిరెడ్డి, ప్రసాద్, దువ్వూరు వైద్యాధికారులు డా.సమీరా, సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణం ఆపేయాలి

**కడప కార్పొరేషన్, జనవరి 21, ప్రభాతవార్త:**



కడప నగరంలోని 1వ గాంధీ బొమ్మ వద్ద హజరత్ మోహర్ షావలీ దర్గా సమీపంలో మరుగుదొడ్లు నిర్మించడం నిలిపి వేయాలని టీడీపీ కడప ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, టీడీపీ కార్య నిర్వాహణ కార్యదర్శి హరిప్రసాద్ కడప కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు మైనార్టీ ముస్లిం నేతలు, ఇతర పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం కడప నగరపాలక సంస్థ ఏసీబీ నాగేంద్ర, సర్వేయర్ జోసెఫ్‌లకు వినతిపత్రం సమర్పిం చారు. అధికారులతో వాగ్వాదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి వ్యతి రేకం కాదన్నారు. కాకపోతే ఆలయాలు, చర్చీలు, మసీదుల దగ్గర కాకుండా ఇతర ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జిలానీ, సంఘ సేవకులు సలావుద్దీన్, కాంగ్రెస్ మాజీ కడప అధ్యక్షులు నజీర్ అహ్మద్, మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, జాకీర్, మౌలానా, మన్సూర్, అన్వర్, చాంద్‌బాషా, జహీర్, జమీల్, మున్నా, మైనుద్దీన్ పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ బంగారు ఆభరణాలు అపహరణ

**మదనపల్లెక్రైం, జనవరి 20 ప్రభాతవార్త:**

గుర్తు తెలియని దుండగులు తాళం పగలుకొట్టి ఇంట్లో చోరీ చేశారు. బీరువా లాకర్లు ధ్వంసం చేసి అందులోని రూ.లక్ష విలువ చేసే బంగారు నగలను అపహరించుకుపోయారు. ఈ ఘటన శుక్రవారం మదనపల్లెలో జరిగింది. పట్టణం లోని నీరుగట్టువారిపల్లెకు చెందిన చగల్‌లాల్ కూలిపనులు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో కుటుంబంతో కలసి రామేశ్వరం వెళ్ళాడు. శుక్రవారం ఇంటికొచ్చి చూడగా తాళం పగలుకొట్టి తలుపులు తెరచి ఉంచడాన్ని గమనించారు. దీంతో చోరీ జరిగినట్లు తెలుసుకొన్న ఆయన వెంటనే రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. నీరుగట్టువారిపల్లెకు చేరుకనొ ఘటనకు పరిశీలించారు. బీరువా లాకర్లు ధ్వంసం చేఇస సామాగ్రి చిందరవందరగా పడేశాడు. బీరువాలో ఉన్న 20 గ్రాముల బంగారు అభరణాలను చోరీ చేసినట్లు బాధితుడు చగన్‌లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశ్శాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అత్తింటివారిపై వేధింపులు కేసు నమోదు

**మదనపల్లెక్రైం, జనవరి 20 ప్రభాతవార్త:**

ఓ బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తింటివారిపై వరకట్న వేదింపులు కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ చెప్పారు. కురబలకోటకు చెందిన సితార మదనపల్లెకు చెందిన బాబురియాన్‌లు ఏడాన్నర క్రితం ప్రేమ వివాహం చేసుకొన్నారు. ఇటీవల అత్తింటి వారు వరకట్న వేధింపులకు గురి చేయడంతో ఇటీల అలిగి పుట్టింటికి వెళ్లిపోయింది. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో అత్తింటివారిపై కేసు పెట్టింది. ఈమేరకు భర్త, అత్తమామలు, భర్త సోదరిలపై వేదింపులు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## ప్రమాదాల నివారణకు కృషిచేయాలి

**కురబలకోట, జనవరి 20 ప్రభాతవార్త:**




రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులకు కృషి చేయాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. శుక్రవారం మిట్స్ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు కలిగిని అధ్యాపకులు, విద్యార్థులు విధిగా హెల్మెట్ ధరించి కళాశాలకు రావాలన్నారు. హెల్మెట్లు లేని వారిని కళాశాల ఆవరణంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రాణాలపైకి తెచ్చుకొం టున్నారని తెలిపారు. ఇదివరకే రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పోలీసులు పలు మార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా తగినంత ఫలితం లేదన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నోహెల్మెట్, నో ఎంట్రీ అన్న బోర్డును ఆవిష్క రించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామ నాథన్, కమాల్‌బాషా, పిఆర్ఓ మారుతి ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :**



ప్రముఖ న్యాయవాది రాచపూడి నాగభూషణం జ్ఞాపకార్థం మున్సిపల్ వైస్ చైర్మెన్, ఎస్ఆర్ఎన్‌బి కళాశాల ఏవో రాచపూడి సాయి కృష్ణ వెటరినరీ కళాశాల ప్రిన్సిపాల్ రాచపూడి దిలీప్ గుప్తా ఆధ్వర్యంలో గోపవరం మండలం బుచ్చనపల్లె గ్రామంలో పశు వైద్య మరియు గర్భకోశ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 42 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 82 దూడలకు నట్టల నివారణ మందులు, సాధారణ చికిత్సలు, 22 పశువులు, 378 గొర్రెలు, 256 మేకలకు చికిత్సలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి కృష్ణవేణి, డా॥ నరసింహారెడ్డి, డా॥ లక్ష్మీ నరసయ్య, డా॥ నిత్యానంద గోపాల మిత్ర, ఏహెచ్‌ఏ రామసుబ్బమ్మ, లక్ష్మి నరసయ్య, డేవిడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**గాలివీడు.జనవరి20 ప్రభాతవార్త**



పల్లె పల్లె ఎగరాల సిపిఐ ఎర్రజెండాలో భాగంగా ఈరోజు శుక్రవారం అరవీడు గ్రామపంచాయతీ నందు మండల సిపిఐ కార్యదర్శి నచ్చు భాస్కర్ కౌలు రైతు వ్యవసాయ క్షేత్రంకు వెళ్లి రైతు పడుతున్న కష్టాలు కల్లారా తెలుసుకోవాలని రైతు కూలీలతో నేను సైతం అంటూ మట్టి పరిమళ వాసనను తెలుసుకొని రైతు కూలీలతో కాసేపు వరి నాటు వేసి రైతు పడుతున్న బాధలు రైతుకు ఎదురవు తున్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రైతులను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతుకు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు అరికట్టాలని రైతు పండించిన పంటకు దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతును కాపాడాలన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణ మూర్తి, దీపక్, మహేష్, రైతు కూలీలు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రాజుపాలెం జనవరి 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొర్రపాడు శనివారం వెంకటేశ్వర పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో భాగంగా అసోసియేటెడ్ వైకుంఠ రావు అధ్యక్షతన పశు వైద్య నిపుణులు నిర్వహించు పశు వైద్య శిబిరం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చివరి సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న జూనియర్ డాక్టర్లు, అనేకరకాల జబ్బుల ప్రత్యేక నిపుణులచే వైద్య సేవలు అందిస్తారని ఆమె తెలిపారు.

## రవిశంకర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**రాజుపాలెం జనవరి 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో పాముకాటుతో మృతి చెందిన వైసిపికి చెందిన ముక్కు మల్ల రవి శంకర్ రెడ్డి మృతదేహమును శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## 31 నుంచి జీపీఎల్ టీ20

**కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:**



గ్రామీణ స్థాయిలో క్రికెటర్లను అంత ర్జాతీయ స్థాయిలో నిలపడానికి అంబేద్కర్ పేరు మీద ట్రోఫీ సెషన్ వన్-2023, జీపీఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్‌లను హైదరాబాదులోని చిలుకూరులో నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, జాతీయ చీఫ్ కోఆర్డినేటర్ నక్కా సతీష్‌లు తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ క్రికెట్‌పై ఆసక్తి ఉన్న వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గెలుపొందిన జట్టుకు రూ.లక్ష, 2వ బహుమతి రూ.50వేలు, అలాగే పాల్గొన్న ప్రతి జట్టుకు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొను వారికి ఎలాంటి లోటు లేకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ చీఫ్ సెక్రటరీ ఖాదర్‌బాషా, అడ్వైజర్ డా.రమణారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామచంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని మోసగించిన మోదీ ప్రభుత్వం

**కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:**



ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని మోసగించిన ఏపీ రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏపీ రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కడపలో ఈనెల 26న రిపబ్లిక్‌డే సందర్భంగా రైతుల ట్రాక్టర్ల, ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల నాయకులు ప్రకటించారు. జిల్లా సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, ఏపీ రైతు సంఘం కడప జిల్లా సమితి అధ్యక్షులు ఎంవీ సుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి రిపబ్లికన్ డే రైతు ట్రాక్టర్ల ర్యాలీ పోస్టర్లను రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు అన్వేష్, మనోహర్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్, సిద్దయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:**



కొప్పర్తి మెగా పారిశ్రామికవాడలో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువ జన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నగర కార్యదర్శి డీఎం ఓబులేసు డిమాండ్ చేశారు. స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలాది మంది నిరుద్యోగ యువత డిగ్రీ పట్టాలు పొంది ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్న నేపథ్యంలో కొప్పర్తి పారిశ్రామిక వాడ కేంద్రంలో స్థానిక నిరుద్యోగులకే ఉపాధి అవకాశాలు కల్పించి వలసలు నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, నాయకులు ఉదయ్, సాయి, శివ, శ్రీకాంత్, భరత్ పాల్గొన్నారు.

## ఏకసభ్య కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన వాల్మీకి నాయకులు

**పులివెందుల, జనవరి 20, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని వాల్మీకి బోయల స్థితి గతులపై అధ్యయనం చేసి వారిని ఎస్టీలుగా పునరుద్ధరించడానికి ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ శామ్యూల్ ఆనంద్‌కుమార్‌ను రాష్ట్ర వాల్మీకి నాయకులు బక్కుల శ్రీనివాస్, కృష్ణమూర్తి, వెంకటేష్, చంద్రమౌళి, గాంధీ, రెడ్డెప్ప, సాంబ, మల్లికార్జునరెడ్డి, కలిశారు. వాల్మీకి జాతి జీవన విధానం గురించి, ఆర్థిక సామాజిక పరిస్థితుల గురించి వివరించారు. వాల్మీకి కులస్థులను ఎస్టీలుగా పునరుదద్దరించాలని కోరారు.

## అడ్డుగా ఉన్న చెట్లను తొలగించిన కార్పొరేషన్ సిబ్బంది

**కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:**



కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో చెట్లు అడ్డదిడ్డంగా విద్యుత్తు తీగలు మించి ఎత్తు పెరిగి ఎన్టీఆర్ విగ్రహం కనబడ కుండా సర్కిల్ ఆహ్లాదం కోల్పోయిందని, వెంటనే చెట్ల ఎత్తు, అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించి సర్కిల్ ఆహ్లాదకరాన్ని ప్రజలకు అందించాలని ఈనెల 17న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు వినతిపత్రం అందజేసి నందుకు శుక్రవారం కమిషనర్ కార్పొరేషన్ సిబ్బందిని పంపి తొలగింపజేయడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబులేసు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు ఇమ్రాన్, 28, 5, 39, 47 డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, గౌస్, జనార్దన్‌రెడ్డి, రాఘవేంద్ర, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత

**కడప వైద్యవిభాగం, జనవరి 21, ప్రభాతవార్త:**

ఒంటిమిట్ట మండలం చెంచువారిపల్లె గ్రామ నివాసి పట్నం శ్రీనివాసులు అనారోగ్యం వల్ల నెల క్రితం మృత్యువాత పడ్డారు. వారి కుటుంబానికి రావాల్సిన క్లయిం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి బీమా చెక్కు కీర్తిశేషులు పట్నం శ్రీనివాసులు భార్య పట్నం హైమావతికి మండల కేంద్రంలోని ఒంటిమిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల ఎస్సై మధుసూదనరావు చేతుల మీదుగా బీమా చెక్ రూ.10,13,600 అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు అల్పాహారం పంపిణీ

**వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని పాత గండిరోడ్డులో ఉన్న మదర్‌థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం అల్పాహారం పంపిణీ చేశారు. వేంపల్లె అయాన్ బజాజ్ టూవీలర్ షోరూం మేనేజింగ్ డైరెక్టరు షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ వృద్ధుల పట్ల శ్రద్ధ చూపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వారికి అండగా నిలుస్తూ చేయూత అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గౌనుల్లా, కరిముల్లా, సలీం, అనాథ వృద్ధులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం



**వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త :**

వైకాపా పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసి దీని స్థానంలో ఇంగ్లీష్ మాధ్య మాన్ని ప్రవేశపెడుతూ జగన్ ప్రభుత్వం గతంలో జీవో జారీ చేయడమే ఇందుకు కారణం అన్నారు. ముఖ్యమంత్రి సీఎం జగన్ సొంత నియోజకవర్గంలో వేంపల్లె పట్టణంలో నాలుగు రోజులుగా వాహన దారులు కంటిమీద కునుకు లేకుండా భయాందోళనలో ఉన్నారని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు వాహనాలకు నిప్పు పెడుతున్నారన్నారు. ఐదు మోటారు బైకులు, ఒక కారుకు నిప్పు పెట్టారన్నారు. నిందితులను పట్టుకుని చట్టప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వరుస ఘటనలపై కొనసాగుతున్న విచారణ

**వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త :**




మూడు రోజుల క్రితం వేంపల్లె పట్టణంలో వరుసగా మోటారు వాహ నాలు, కారు దగ్ధం ఘటనలపై విచారణ కొనసాగుతోందని పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. శుక్రవారం వేంపల్లె పోలీసుస్టేషన్‌లో ఆయన విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో సంచలనం సృష్టించిన మోటారు వాహనాలు, కారుకు నిప్పు పెట్టిన ఘటనలో మానసిక స్థితి సరిగా లేని ఓ వ్యక్తి చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. శుక్రవారం అతనిని మేజిస్ట్రేట్ ముందు హారు పరచగా కోర్టు ఆదేశాల మేరకు చికిత్స నిమిత్తం విశాఖ మానసిక వైద్య ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణంలో పోలీసు పెట్రోలింగ్ పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల రక్షణే పోలీసుల ఏకైక కర్తవ్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రఘురామ్, తిరుపాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు అండగా సీఎం జగన్

**వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని కల్లుగీత కార్మిక కుటుం బానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా నిలిచారని వైఎస్ ఆర్ జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షుడు కె.రవి శంకర్‌గౌడ్ అన్నారు. శుక్ర వారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కల్లుగీత కార్మిక కుటుంబానికి ఇచ్చే ఎక్స్ గ్రేషియాను రూ.5 నుండి రూ.10లక్షలకు పెంచుతూ ఉత్తుర్వులు జారీ చేసిన వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ నిర్ణయం ఎంతో అభినందనీయమని తెలిపారు. కల్లుగీత కార్మికుల నుండి వసూలు చేసే తాటిచెట్టును అద్దెను కూడా రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ మేరకు 2022-27 వరకు కల్లుగీత పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గీత కార్మికుల కుటుంబాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని అండగా నిలిచిన వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రుణపడి ఉంటానని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## యువకుని ఆత్మహత్య



**చిట్వేలి, జనవరి 20 ప్రభాతవార్త**

భార్య తనను వదిలి వెళ్లిపోయిందని మన స్థాపంతో చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లి ఎస్టి కాలనికి చెందిన పెట్లూరి నరసింహులు కుమారుడు సురేష్(33) అడవిలో ఉరివేసుకొని మరణించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిట్వేలి పోలీసుల కథనం ప్రకారం జనవరి 18వ తేదీ సాయంత్రం గ్రామం నుంచి అడవిలోకి వెళ్లి మృతుడు ఉరి వేసుకున్నాడని మేకల మేపు కోవటం కోసం వెళ్లిన కాపరులు చెట్టుకు వేలాడు తున్న మృతదేహాన్ని చూసి పోలీసు లకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. అతి కష్టం మీద అడవికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని రాజంపేట ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘర్షణ కేసులో జైలు శిక్ష, జరిమానా..

**జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త:**

మైలవరం మండలం చిన్న కొమెర్ల గ్రామానికి చెందిన వెంకట కొండారెడ్డి భార్య రమణమ్మ, మరియు తోడి కోడలైన విజయలక్ష్మి ఇద్దరూ ఇంటి ముందు మురుగు నీటి విషయమై గొడవపడడంతో 2016లో ఇరువురు కుటుంబ సభ్యులతో రాడ్లతో దాడులు చేసుకోవడంతో కేసు నమోదైంది. ఈ మేరకు జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి ఆధ్వర్యంలో తలమంచిపట్నం ఎస్సైగోపనాథ్‌రెడ్డి సకాలంలో కోర్టు నందు హాజరుపరిచారు. ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో జమ్మలమడుగు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బాబాఫకృద్దీన్ బచ్చు రామచంద్రారెడ్డికి జైలు శిక్ష, రూ.7500 జరిమానా, 2వ ముద్దాయి బచ్చు విజయలక్ష్మికి ఒక నెల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు సీఐ గోపినాథ్ తెలిపారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి- డా॥ ప్రశాంతి**



**కాశినాయన, జనవరి 20 ప్రభాతవార్త :**

మండలంలోని కొండ్రాజుపల్లె సచివాలయం నందు ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బసనపల్లె, కె.ఎన్.కొట్టాల, కొండ్రాజుపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. షుగర్, బీపి, చిరు వ్యాధులైన జలుబు, దగ్గు, జ్వరం, కడుపు నొప్పి, చర్మ వ్యాధులు కలిగిన వారికి మందులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇంటి వద్దనే వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కాన్సెప్ట్‌లో 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అబ్జర్వర్ రాఘవ రెడ్డి, సిహెచ్‌వో వైష్ణవి, ఏఎన్ఎం జయప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, 104 సిబ్బంది మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతలకు ఔషధం లాంటివి వేమన పద్యాలు

**బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :**


బహుమతులు ప్రధానం చేస్తున్న ఉపాధ్యాయులు

కలసపాడు మండలం రామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేమన ఫౌండేషన్, అనంతపురం అప్పిరెడ్డి హరినాథ రెడ్డి వారి ఆర్థిక సహాయంతో వేమన జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మస్తాన్ వల్లి, తెలుగు పండితులు శ్రీనివాసులు మాట్లాడుతూ వేమన పద్యాలు సమాజంలో చైతన్యపరిచేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. అనంతరం వేమన పద్యాల పోటీలను నిర్వహించగా బాలమ్మ, వివేక వర్ధన్, మౌ లాలి, జూనియర్స్ కావ్య, నందిని, అమృతలకు బహుమతులు ప్రధానం చేశారు. వీటితో పాటు వేమన ఫౌండేషన్ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

## పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధ్యం

**పశు వైద్యులు,కృష్ణవేణి నరసింహారెడ్డి**



**గోపవరం,జనవరి 20 ప్రభాతవార్త;**

పాడి పరిశ్రమతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని పశు వైద్యులు కృష్ణవేణి నరసింహారెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. మండలంలోని బుచ్చనపల్లెలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రొద్దుటూరు వెటర్నరీ కాలేజి ప్రొఫెషర్ రాచపూడి దిలీప్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ పాడి పరిశ్రమపై ప్రతి రైతూ అవగాహనను పెంపొందించుకోవాలన్నారు.ప్రభుత్వ పశు వైద్యుల సేవలను సద్వినియోగించుకోవాలన్నారు.పశువులకు అవసరమైన వ్యాది నిరోదక టీకాలను క్రమం తప్పకుండా వేయించాలన్నారు. గర్భకోశ వ్యాదులకు గురైన పశువులను గుర్తించి వాటికి వైద్య సేవలందించారు.82 దూడలకు నట్టల నివారణ మందును త్రాపించారు.అదే విదంగా గొర్రెలకు,మేకలకు అవసరమైన వైద్య చికిత్స ఏర్పటు చేసారు.కార్యక్రమంలో పశు వైద్యులు లక్ష్మీనరసయ్య,నిత్యానంద,ఎహెచ్‌ఏ రామసుబ్బమ్మ,గోపాల మిత్రలు లక్ష్మినరసయ్య డేవిడ్‌లు పాల్గొన్నారు.

## రహదారి బద్రత, వాహనాలపై యువతకు అవగాహన

**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 20ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బద్వేలు ఎంవిఐ శేఖర్ రావు, పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం భద్రత వాహనాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో వారం రోజుల పాటు రాష్ట్రమంతటా రహదారి భద్రతా వారోత్సవాలు, డ్రైవింగ్‌పై అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయసుబ్బారెడ్డి, అధ్యాపకులు చిలుకూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 24న యువజనోత్సవం



**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 20ప్రభాతవార్త:**

ఈనెల 24న మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజనోత్సవం నిర్వహిస్తున్నట్లు వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలిపారు. యువతకు మానవతా విలువలపై చైతన్యం కలిగించేందుకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డి. స్వర్ణలత, సమాజ సేవకులు రాజోలి శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ మార్కారెడ్డి, చిత్తా రవిప్రకాష్‌రెడ్డిలు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రతిభావంతులైన యువతకు ప్రశంస పత్రాలు, బహుమతులు, కళాశాలకు ఒక కంప్యూటర్‌ను వితరణ చేయనున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించండి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:**



విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి మంచి అలవాట్లను నేర్పించాలని ఎంఈవో చక్రే నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం, వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను ఆన్‌లైన్ హాజరు తప్పక వేయాలన్నారు. అలాగే మధ్యాహ్న వేళల్లో ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటరమణ, భవిత ఐఈడీ ఉపాధ్యాయుడు జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ దేవాలయంలో విశేష పూజలు

**బద్వేలు అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త :**


మాట్లాడుతున్న గురుస్వామి శంభూ ప్రసాద్.

పట్టణంలోని తెలుగు గంగ కాలని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణంలో ఉండే శ్రీ అనంతగిరి క్షేత్రం మృత్యుంజయ దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం గణపతి పూజ, రుద్రాభిషేకం, శివార్చన కార్యక్రమాలను వేద పండితులు, గురుస్వామి బలపనూరు శంభూ ప్రసాద్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు శివ మాలలు ధరించిన శివ భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఎవరైనా శివ మాల ధరించువారు.శివమాల ధరించి ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబిక అమ్మవారు, మల్లిఖార్జున స్వామి కృపా కటాక్షాలు పొందాలని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గురుస్వాములు కటారు రామయ్య స్వామి, సురేష్, బాల సుబ్బయ్య, లక్ష్మీ నరసయ్య, గురవయ్య, మల్లిఖార్జునతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు దరఖాస్తు చేసుకోండి

**రామాపురం.జనవరి20 ప్రభాతవార్త**

మండలంలోని హసనాపురం చిట్లూరు గ్రామంలో ఖాళీ ఉన్న వాలంటీర్‌లకు ఆసక్తిగల అభ్యర్తులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడివో హైదర్‌వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్లూరు బీసి జనరల్ ఒకటి హసనాపురం బీసి జనరల్ ఒకటి ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 21 తేదీ ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 22 దరఖాస్తులను పరిశీలించి 27న ఎంపిడివో కార్యాలయంలో ఇంటరూ వ్యూలో నిర్వహిస్తారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 30వ తేదీన నియామక పత్రాలు 31 ట్రైనింగ్ ఫిబ్రవరి ఒకటో తేదీ విధులలో చేరాల్సి ఉంటుందన్నారు.

## అర్హులందరికి నవరత్న సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :



అర్హులందరికి నవరత్న సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 31వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వార్డులో సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు రజని, బేబివెల్‌కం చంద్రశేఖర్, ఈశ్వర్ నాయక్, మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, నాయకులు బాల గంగాధర్‌రెడ్డి, నరేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటరీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రామ్‌నగర్-1, ఎన్‌విఆర్‌వీధి-1, దేవళం వీధి-2, గాంధీపురం-1, సొసైటికాలనీ-2, క్రిష్ణానగర్-2, ప్రశాంతనగర్-1, కురవంక-1, నీరుగట్టువారిపల్లె-2, రామిరెడ్డిలేవుట్-3 వార్డుల్లో వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 15 వాలంటరీ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఈనెల 25వ తేది లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు మున్సిపల్‌కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## నాటుసారా 600లీటర్ల ఊట ధ్వంసం

పీలేరు, జనవరి 20 ప్రభాతవార్త:



పీలేరు మండలం ఆవులయ్యగారి పల్లెలో పోలీసులు శుక్రవారం దాడిచేసి నాటుసారా స్థావరాలను ధ్వంసం చేసినట్లు ఎస్ఈబి సిఐ గురుప్రసాద్ తెలిపారు. పోలీసులు కథనం మేరకు మండలంలోని ఆవులయ్యగారిపల్లె గ్రామ చుట్టుప్రక్కల అటవీ ప్రాంతాలో సారా ఊటను వండుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఈబి పోలీసులు దాడులు చేసి 600లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. సారాఊటకు ఉపయోగిస్తున్న పరికరాలను, బెల్లంను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో సిఐ గురుప్రసాద్, సిబ్బంది రాఘవయ్య, యోగానంద, కానిస్టేబుల్స్ లోకేష్, సుధాకర్, సురేష్‌లు పాల్గొన్నారు.

## అర్హులకు జగనన్న తోడు అందించాలి : ఎంపిడిఒ

తంబళ్లపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న తోడు పథకాన్ని అందించడానికి అధికారులు, వాలంటీర్లు సహకరించాలని ఎంపీడీవో ఆనంద్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో 450 మందికి జగనన్న తోడు అందించి తీరాలని అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేసి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ పథకం అందించాలని సూచించారు. వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో అందిస్తున్న 6వ విడత జగనన్న తోడు పథకాన్ని అర్హులైన వారికి అందించడానికి అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనీమియాపై అప్రమత్తత అవసరం

తంబళ్లపల్లె, జనవరి 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని ప్రతి ఒక్కరూ అనీమియా (రక్తహీనత)పై అప్రమత్తంగా ఉండాలని కోసువారిపల్లె డా.మునికుమార్ సూచించారు. శుక్ర వారం ఆయన మెడికల్ అధికారి నిరంజన్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మర్రిమాకులపల్లి పంచాయతీలోని గ్రామాల్లో ఇంటింటా వైద్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి బీపీ, చక్కెర వ్యాధి, అనీమియా, హెచ్‌డీ వ్యాధులపై అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యంతో పాటు ఆరోగ్య సూత్రాలు బోధించారు. గర్భిణీలు ఖచ్చితంగా ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా వారికి పౌష్టికాహారం అందించే విధంగా వైద్య సిబ్బంది తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో వెంకటరమణ, పీఎంఓ రెడ్డప్పరెడ్డి, పీహెచ్ ఎన్.సుమలత, ఎంపీహెచ్‌ఎస్ లలితమ్మ, ఏఎన్ఎం నిర్మల, ఎంఎల్‌హెచ్‌పీ సరిత ఎంపీహెచ్‌ఏ కృష్ణ నాయక్, ఆశా కార్యకర్త భార్గవి పాల్గొన్నారు.

## మహిళా పోలీసుల సేవలు అభినందనీయం : ఎస్‌పి

కడప క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:



బాల్య వివాహాలు అరికట్టడంలో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన 30 మంది మహిళా పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయా వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్కూలు డ్రాపౌ ట్స్ గుర్తించి తిరిగి స్కూళ్లలో చేర్పించేలా కృషి చేయడం, ఈవ్ టీజింగ్, బహి రంగ మద్యపానం, అసాంఘిక కార్యక్రమాల గురించి క్షేత్రస్థాయిలో ఆరా తీసి ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో ముున్ముందు విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణ కుమార్, దిశ డీఎస్పీ వాసుదేవన్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయం

కడప క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:



ట్రాఫిక్ పోలీసుల పాత్ర అభినందనీయమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరి చిన ట్రాఫిక్ సిబ్బందికి పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. స్ఫూర్తిదాయకమైన సేవలందించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేశారని జిల్లా ఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ రాత పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:

ఆదివారం కానిస్టేబుల్ ఎంపిక రాత పరీక్షకు ప్రొద్దుటూరుకు వస్తున్న అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలను చేరుకొనుటలో ఏదైనా సమస్యలు ఉంటే బస్టాండు, రాజీవ్ సర్కిల్, రైల్వే స్టేషన్ నందు పోలీసు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏఎస్పీ ప్రేర్ణకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా పోలీసు సహాయం కోసం ప్రొద్దుటూరు కమాండ్ కంట్రోల్ నంబరు 9121100702 నంబరును సంప్రదించాలని సూచించారు.

## నెల రోజుల్లోనే మొబైల్స్ రికవరీ

కడప క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే రూ.30లక్షల విలువైన 130 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన సైబర్ క్రైం టెక్నికల్ విభాగం పోలీసులను ఎస్పీ శుక్రవారం అభినందించారు. కేవలం నెల రోజుల్లోనే ఫోన్లు రివకీ చేసి తమకు అందజేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారని థ్యాంక్యూ ఎస్పీ సార్ అంటూ ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ నమోదు లేకుండా ఫోన్లు పోగొట్టుకున్న వారికి తిరిగి అందజేయాలనే సంకల్పంతో గత ఏడాది డిసెంబరు 1న ప్రారంభించామన్నారు. ప్రజలకు మరింత సులువైన సేవలు అందించడానికి చాట్ బాక్స్ ద్వారా 9392941541 సేవలు ప్రారం భించడం జరిగింది. ఇప్పటి వరకు 1682 మొబైల్ మిస్సింగ్ ఫిర్యాదులు రాగా ఎంఎంటీఎస్ ద్వారా 409 యాక్టీవ్ మొబైల్స్ గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేర్ణకుమార్, దిశ డీఎస్పీ వాసుదేవన్, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, సైబర్ క్రైం టెక్నికల్ విభాగం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, ఆర్ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దర్గా వద్ద మరుగుదొడ్ల నిర్మాణం ఆపాలి : ఆవాజ్

కడప ఏడురోడ్లు, జనవరి 21, ప్రభాతవార్త:



నగరంలోని పాత వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ప్రస్తుత దిశ పోలీసుస్టేషన్ సమీపంలో వెలసిన హజరత్ సయ్యద్ మెహర్ అలీషా దర్గా 400 సంవత్సరాల పురాతనమైంది. ఈ దర్గాకు ఆనుకొని మున్సిపల్ కార్పొరేషన్ వారు చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం ఆపాలని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బుల్ బాషా శుక్రవారం తమ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూ టీ సీఎం ఆదేశాలను కూడా అధికారులు బేఖాతరు చేయడం అన్యాయమని ఇప్పటికైనా పనులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ నగర నాయకులు అబిద్‌షబ్బీర్ పాల్గొన్నారు.

## నేషనల్ హైవే రోడ్డు నిర్మించాలి : సీపీఐ

జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్యలు అధికమవు తున్నాయని ప్రమాదాలకు నిలయంగా మారే ప్రమాదం ఉందని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి లోకేష్ అన్నారు. శుక్రవారం వారు ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లా డుతూ జమ్మలమడుగు పట్టణంలో జనాభా పెరుగుదల వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువైందని ఇసుక లారీలు, సిమెంటు లారీలు అధికంగా తిరగడం వల్ల ప్రమాదాల అంచుల్లో ఉన్నారన్నారు. లారీలను ప్రొద్దుటూరు రోడ్డు మీదుగా బైపాస్‌కు మళ్లించాల్సిన పోలీసు అధికారులు గతంలో చేశారు కానీ ప్రస్తుతం ట్రాఫిక్‌ను గాలికి వదిలేశారన్నారు. ఉన్నతాధి కారులు వెంటనే నేషనల్ హైవే పనులు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆమోస్, రమేష్, విజయ్, నాగరాజు, శివ, తిరుమలయ్య పాల్గొన్నారు.

## పొన్నంపల్లెలో ఇదేం కర్మ రాష్ట్రానికి



జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త:

మైలవరంమండలం పొన్నంపల్లె గ్రామంలో శుక్రవారం జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందు లో భాగంగా ఆయన వెంట తెదేపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ ప్రజలపై పన్నుల భారం మోపి అష్టకష్టాలకు గురి చేస్తున్నారని వివరిం చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు, పొన్నంపల్లె గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అనుమతి రద్దు చేయాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 21, ప్రభాతవార్త:



వైవీయూ పరిధిలో నిబంధనలు పా టించకుండా నడుస్తున్న వేంపల్లె పట్ట ణంలోని దేవి మహిళా డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వైవీయూ పరిపాలనా భవనం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ యూనివర్సిటీ నిబంధనలు పాటించకుండా ఇంటర్మీడియట్ కళాశాల భవనంలోనే డిగ్రీ కళాశాలను నడుపుతున్నారని ల్యాబ్‌కు సంబంధించి ఎటువంటి పరికరాలు లేవని, ఇంటర్మీ డియట్ బోధించే వారితో డిగ్రీ కళాశాలలో కూడా బోధిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు మేర మైదానం కూడా లేదని ఆరోపించారు. కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని ఉపకులపతి రంగ జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ కళాశాలపైన తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని ఉపకులపతి రంగజనార్ధన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర నాయకులు గౌస్, అల్లా బకా ష్, సురేంద్ర, విక్కీ, రెహమాన్, శ్రీనివాసులురెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

## 10 విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 21, ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రతి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులపై సబ్జెక్టు ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి పాసై పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి చెప్పలి దేవరాజు ఆదేశించారు. శుక్రవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ఆధ్వర్యంలో పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి సంబాషణ నిర్వహించిన అనంతరం జరిగే రోజు విలువైనదని ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకా రం వెనకబడిన సబ్జెక్టుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్న సమస్యలను ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 20 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. చిత్తూరుజిల్లా పుంగనూరు మండలం కుదవూరుకు చెందిన వెంకటరమణ, భార్య పిల్లలు రేణుక, భగత్, హర్షలు శుక్రవారం ద్విచక్ర వాహనంలో చౌడేపల్లి మండలంలో బంధువుల ఇంటికి పండుగకు బయలు దేరారు. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురూ తీవ్రంగా గాయపడడంతో గమనించిన వీరిని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ప్రపంచ వింతలుగా మారిన ఆర్‌బీకేలు

### - నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

కమలాపురం, జనవరి 21, ప్రభాతవార్త:



ఊటుకూరులో జరిగిన కిసాన్ మేళాలో శాసనసభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శమైన రైతు భరోసా కేంద్రాలు ఒక్క ఏపీలోనే ఉన్నాయని, వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అలాంటి రైతు భరోసా కేంద్రాలను చూడడానికి విదేశీయులు సైతం వస్తున్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని తెదేపా నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఏ ఒక్క నియోజకవర్గంలో అయినా పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయా? వమీరు కానీ, మీ ఎమ్మెల్యేలు కానీ గుండెల మీద చేయి వేసుకొని చెప్పలగలరా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే రైతు సలహా కమిటీ సభ్యులు ఛైర్మన్లను నియమించి వాళ్లకు జీతాలు, సౌకర్యాల పేరిట వందల కోట్లను దోచుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ నరసింహారెడ్డి, మండల నాయకులు బోయిళ్ల రామమునిరెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షలివ్వాలి : సిపిఐ

కమలాపురం, జనవరి 21, ప్రభాతవార్త:



జగనన్న కాలనీలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడిన సీపీఐ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలు ఏమాత్రం సరిపోవని నిర్మాణ వ్యయాన్ని రూ.5లక్షలకు పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ పోరుబాటలో భాగంగా కమలాపురంలో జగనన్న కాలనీలను సీపీఐ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కూలీల ఖర్చులు, సిమెంటు, కడ్డీలు, ఇటుకల ధరలు పెరిగి పోయాయని ప్రభుత్వం ఇచ్చే అరకొర నిధులు కూలీల ఖర్చులకు సరిపోవన్నారు. తక్షణమే గృహ లబ్ధిదారులకు రూ.5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, సీపీఐ నాయకులు గంగయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

## ఎరువుల నమూనాలు ప్రయోగశాలకు

ముద్దనూరు జనవరి 20, ప్రభాతవార్త



మండలంలోని ఎరువుల దుకాణా ల్లోని ఎరువుల నమూనాలను పరీక్షించేందుకు ప్రయోగశాలకు పంపుతున్నట్లు ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెల వారు ఇచ్చిన టార్గెట్ ప్రకారం ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం వాటిని ప్రయోగశాల కు పంపిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అలాగే చిలేటెడ్ జింక్ 12%లను నమూనాలను సేకరించి పరీక్షా కేంద్రానికి ,పంపుతున్నామన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు స్టాక్ రిజిస్టర్ రోజు అప్డేట్ చేసుకోవాలన్నారు. దుకాణాలను తనిఖీ చేసేందుకు వచ్చే అధికారులకు లైసెన్సు లు కనపడే విధంగా ఉంచాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లో రాసిన వివరాలు గోడౌన్‌లో నిల్వ ఉన్న వాటి వివరాలు సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అమ్మకాలు జరగాలని లేకుంటే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డీలర్లు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపాలని వివరించారు.

## ఆదర్శంగా ముస్లిం కమ్యూనిటీ హాల్ కమిటీ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జనవరి 20, ప్రభాతవార్త



కుల మతాలకు అతీతంగా నిరుపేదల వివాహాలకు ఉపయోగపడాలన్న సదు ద్దేశంతో ముస్లిం కమ్యూనిటీ హాలును తక్కువ ధరకే ఇస్తూ కడు నిరుపేదలైన కుటుంబాలకు ఉచితంగా అందివాలన్న ముస్లిం కమ్యూనిటీ హాల్ కమిటీ ఆలోచన అభినందనీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముస్లిం కమ్యూనిటీ హాల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కళ్యాణ మండపం తీసుకోవాలంటే 70వేల రూపా యలు అవుతుందన్నారు అలాంటిది కేవలం 6వేలకే కమ్యూనిటీ హాల్ అద్దెకు ఇవ్వడం అభినందనీయమన్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా షేక్ మస్తాన్ వలి అధ్యక్షులుగా ఉప్పులూరు ఖలందర్, ఉపాధ్యక్షులుగా వడ్ల దాదా పీర్, ఎస్ జిలాని భాష, ప్రధాన కార్యదర్శిగా అహమ్మద్ హుస్సేన్, సహాయ కార్యదర్శులుగా అబ్దుల్ జలీల్, ఆర్ అహమ్మద్ హుస్సేన్, కోశాధికారిగా షేక్ రహంతుల్లా, సభ్యులుగా అబ్దుల్ బషీర్, ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్ వడ్ల ఖలీలుల్లా, ఎస్ మహబూబ్ బాషా, షేక్‌రియాజ్, అహ్మద్, కడప యస్థాన్ , ఇబ్రహీం ఖలీల్ చీపాటి మహమ్మద్ గయాస్ ఇలియాస్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష వడ్ల కలియుల్లా వార్డు ఇన్చార్జులు షేక్ నూరి ఎల్లాల రఫిక్ టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించడమే లక్ష్యం : టిడిపి

ప్రొద్దుటూరు జనవరి 20, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నేరుగా ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసా కల్పించడమే ప్రధాన లక్ష్యమని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం సాయంత్రం స్థానిక ఏడవ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రా నికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలకు భరోసానిస్తూ ఆయన ముందుకు సాగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య అడ్డగోలు నిత్యవసర ధరలు మద్యపానం కుంటుపడిన అభివృద్ధి ఇసుక మాఫియా డీజిల్ పెట్రోల్ ధరలు రాష్ట్ర ప్రభుత్వం పెంచుతూ పోతోందని విమర్శించారు. అన్ని రకాలైన సమస్యలను 92612 92612 నంబర్ కు మొబైల్ నుండి మిస్డ్ కాల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి స్థానిక వార్డు నాయకులు బండారు శ్రీనాథ్ రజక సంఘం వెంకటరమణ శంకర్ రెడ్డి శివారెడ్డి టింబర్ డిపో షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి... సైకిల్ రావాలి : టిడిపి

ప్రొద్దుటూరు జనవరి 20, ప్రభాతవార్త



రాష్ట్ర యువతకు మాయ మాటలు మోసపూరితమైన వాగ్దానాలు చెప్పి అధికారం దక్కించుకున్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర యువతను విస్మరించిన నేపథ్యంలో స్వచ్ఛందంగా యువత టిడిపికి ఆకర్షితులవడం శుభ పరిణామమని టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలకు మోసపూరిత వాగ్దానా లతో యువతను మోసగించిన వైనాన్ని ఎండగడుతూ యువత సైకో పోవాలి సైకిల్ రావాలి అని గీతాన్నిమరియు పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన అనంతరం యువత ను విస్మరించిన నేపథ్యంలో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడం అభినందనీయమన్నారు. నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కు ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తానని ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తానని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారని విమ ర్శించారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎమ్మనూరు ఆంజ నేయులు పల్ల సాయిరాం ప్రొద్దుటూరు మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, గణేష్, కిరణ్, మధు, సతీష్, హరి తేజ, మొక్షిత్ పాల్గొన్నారు.

## ప్రాజెక్టు కోసం ఉద్యమిద్దాం రండి

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 20, ప్రభాతవార్త

కరువు వలస పీడిత ప్రాంతమైన రాయలసీమకు జీవనాధారమైన కృష్ణానది మీద నిర్మించిన శ్రీశైలం జలాశయం బ్యాక్ వ్వాటర్ జలాల ఆధారంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమతో పాటు నెల్లూరు సాగునీటి చెన్నై త్రాగునీటి అవసరాలకు ఉపయోగపడుతుందనీ, 69 జీవోతో కృష్ణ లలిత తెలంగాణ అవసరాల పేరుతో రాయలసీమకు నీళ్లు అందకుండా పోతున్నాయని, కానీ పోతిరెడ్డి పాడు ద్వారా కృష్ణ నీళ్లు మొత్తం రాయలసీమ పోతున్నాయని విష ప్రచారం జరుగుతుందని, కానీ రాయలసీమలో కరువులు వలసలు ఎందుకు ఉన్నాయో ప్రభుత్వాలు ఆలోచన చేయాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. సిద్దేశ్వరం దగ్గర కేంద్ర ప్రభుత్వం ఐకానిక్ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేసిందని, ఈ ఐకానిక్ బ్రిడ్జి వల్ల రాయలసీమకు ఎటువంటి ఉపయోగం లేదని, సిద్దేశ్వరం వద్ద రోడ్డు కం బ్యారేజ్ నిర్మాణాన్ని చేపడితే రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణానది నుంచి వచ్చిన నీల్లు వచ్చినట్లే రాయలసీమకు మరలుతాయని, రాయలసీమ కరువును పారా తోలడానికి ఒక మంచి అవకాశం అని, రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28వ తేదీన పదివేల మందితో రాయలసీమ ప్రజా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పార్టీలకు ప్రజా సంఘాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానిస్తున్నామన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 20, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా కేవిటి ఒలింపియాడ్ సంస్థ 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒలింపియాడ్ పరీక్షల్లో 20 మంది విద్యార్థులకు క్యాష్ అవార్డులు 120 మంది విద్యార్థులకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు, 71 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు,మొత్తం మీద 211మంది విద్యార్థులు కేవిటి ఒలింపియాడ్ పరీక్షల్లో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ తెలిపారు.శ్రీ చైతన్య పాఠశాల ఏజిఎం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థి పై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియెంటెడ్ టీచింగ్ మెథడాలజీ మరియు ఐకాన్, సి- బ్యాచ్ వంటి పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్ మరియు ప్రణాళిక బద్ధమైన శిక్షణతో, అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం వలన ఇంతటి ఘనవిజయం సాధ్యం అయినదన్నారు. కార్య క్రమంలో కోఆర్డి నేటర్ మురళి ఇన్చార్జిలు సుధాకర్, నాగేంద్ర, వరలక్ష్మి ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కేంద్ర కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, జనవరి 21, ప్రభాతవార్త:

కడప పురుషులు స్త్రీల కేంద్ర కారాగారంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కవిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ రక్షణ సలహా వ్యవస్థను గురించి వివరించారు. పారాలీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలిపారు. సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జైలు అధికారులు చీఫ్‌లీగల్‌ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ హరిబాబు, ఖైదీలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలలో ఎస్ఆర్ఐటీ విద్యార్థులు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 21, ప్రభాతవార్త:



34వ జాతీయ రహదారి భద్రతా వారోత్స వాలలో భాగంగా శుక్రవారం రాజీవ్ సర్కిల్ నుంచి గాంధీ రోడ్డు, జమ్మలమడుగు రోడ్డులో నిర్వహించిన ర్యాలీలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐటీ విద్యార్థులు భద్రతా నియమావళికి సంబంధించిన ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతతో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు.

## డిప్యూటీ సీఎం ఉత్తర్వులు బేఖాతరు

### - మొండిగా మరుగుదొడ్డి నిర్మాణ పనులు

కడప ఏడురోడ్లు, జనవరి 21, ప్రభాతవార్త:



హజరత్ సయ్యద్ మెహర్ అలీ షా దర్గా వద్ద పబ్లిక్ మరుగుదొడ్ల నిర్మాణం డిప్యూటీ సీఎం ఉత్తర్వులను కమిషనర్ బేఖాతరు చేశారు. దేవాలయాలు, చర్చీ లు, మసీదులు, దర్గాల వద్ద పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించడం ఎంత వరకు సమంజసం. కడప నగరం క్లాక్ టవర్ వద్ద, దిశ పోలీసు స్టేషన్‌కు సమీపంలో వెలసి ఉన్న హజరత్ సయ్యద్ మెహర్ అలీషా దర్గా 400 సంవత్సరాల పురా తన మైంది. ఈ దర్గాకు ఆనుకొని మున్సిపల్ కార్పొరేషన్ వారు పబ్లిక్ లెట్రిన్లు నిర్మించడం శోచనీయం. ఈ దర్గా వద్ద నుంచి పెద్ద దర్గాకు ఉరుసు సమయంలో ప్రభుత్వం తరుపున మంత్రులు కలెక్టర్ అధికారులు ఎంతో భక్తి శ్రద్ధలతో చాదర్ సమర్పిస్తారు. ప్రతి సంవత్సరం ఉరుసు ఖవ్వాలి పాట కచేరి కూడా నిర్వహి స్తారు. కాబట్టి ఇక్కడ నిర్మించకూడదని డిప్యూటీ సీఎంను దర్గా ముతవల్లి కోరారు. స్పందించిన మంత్రి కమిషనర్‌కు వేరే ప్రాంతంలో నిర్మించాలని ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ నిర్మాణం కొనసాగిస్తున్నారు. దీనిని కడప నగర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ఆలోచించాలని ప్రజలు అభీష్టం మేరకు పని చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం..

పెండ్లిమర్రి, జనవరి 21, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని ఏనుగువారిపల్లె గ్రామంలో కిశోర బాలికలకు శుక్రవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన బాల్య వివాహాల నిరోధక చట్టంపై కిశోర బాలికల తల్లిదండ్రులకు ఆమె వివరించారు. 18 సంవత్సరాలు నిండక ముందే వివాహాలు జరిపిన తల్లిదండ్రులకు జైలు శిక్ష తప్పదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రూట డైరీ ఆవిష్కరించిన మంత్రి బొత్స

కడప ఏడురోడ్లు, జనవరి 21, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ మైనార్టీల సంక్షేమానికి, ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్నదని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సూర్యారావు పేటలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) 2023 నూతన డైరీలను మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాం బాషా, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మునాఫ్‌లు ఆవిష్కరించారు. రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలను గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారంపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ ఫైనాన్స్ సెక్రటరీ ఎండీ రఫీ, ఎన్‌టీఆర్ కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ ఇక్బాల్ పాషా, షేక్ మాలిక్, ఆర్థిక కార్యదర్శి సయ్యద్ హాఫీజ్ పాల్గొన్నారు.

# ప్రతి డ్రైవరుకు కంటి చూపు మెరుగ్గా ఉండాలి

– ఎంవిఐ శేఖర్‌రావు

బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :




వాహనాలు నడిపే ప్రతి డ్రైవరుకు కంటి చూపు మెరుగ్గా ఉండాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రావు అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీసి డ్రైవర్లకు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ శేఖర్‌రావు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్‌కు కంటి చూపు బాగుంటేనే సురక్షితంగా గమ్య స్థానాలకు చేరగలరన్నారు. అంతే కాకుండా బస్సు డ్రైవర్ల మీద ఎంతో మంది ప్రయాణికులు ఆధారపడి ప్రయాణిస్తారు కాబట్టి వారు ఖచ్చితంగా కంటి పరీక్షలు నిర్వహించుకొని, అవసరమైన కంటి అద్దాలు పెట్టుకొని వాహనాలు నడుపుతూ సురక్షితంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల లో భాగంగా పట్టణంలోని ఆర్టీసి డ్రైవర్లకు లారీ, ఇతర వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన చికిత్సలు చేపట్టి మందులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా వాహనాలు నడిపే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా ఏకాగ్రతతో వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:



దువ్వూరుకు సమీపం లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడిపాడుకు చెందిన వెంకట చలమయ్య(59) అనే వ్యక్తి మృతి చెందాడు. గుడిపాడుకు చెందిన వెంకట చలమయ్య వ్యాపారం నిమిత్తం కర్నూలు జిల్లా చాగలమర్రి మోటారు సైకిల్‌పై తిరిగి గుడిపాడుకు పోతుండగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద మోటారు సైకిల్‌ను వెనక వైపు నుంచి కారు ఢీకొంది. దీంతో వెంకటచలమయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో వెంకట చలమయ్య కాలు, చెయ్యి నుజ్జు అయ్యింది. వెంటనే సంఘటనా స్థలాన్ని దువ్వూరు ఎస్సై రాఘవేంద్రరెడ్డి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

పులివెందుల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. పులివెందులలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, రోడ్డు రిపేర్లు, ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం, ఇతర వాటిపై మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. సచివాలయం సెక్రెటరీలు వారి విభాగాల వారిగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.

# బద్వేలు తహసీల్దారుకు ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసరుగా పదోన్నతి

బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :



బద్వేలు తహసీల్దారుగా పనిచేసిన మల్లిఖార్జున రెడ్డి పదోన్నతిపై ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసరుగా వెళ్ళారు. తూర్పు గోదావరి జిల్లా నరసాపురంలో తహసీల్దారుగా పనిచేసిన మల్లిఖార్జున రెడ్డి అక్కడి నుండి బద్వేలుకు గత సంవత్సరంలో బదిలీపై వచ్చారు. వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజల మన్ననలతో పాటు అధికారుల మన్ననలు కూడా పొందారు. అయితే బద్వేలు తహసీల్దారుగా వచ్చిన ప్రతి ఒక్కరూ పదోన్నతిపై వెళ్ళడం జరిగింది. వారిలో మల్లిఖార్జున రెడ్డి కూడా ఒకరు. బద్వేలు తహసీల్దారుగా సేవలందించిన కొద్ది రోజులలోనే మల్లిఖార్జున రెడ్డి పదోన్నతిపై బద్వేలు నుండి వెళ్తున్న సందర్భంగా అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. గత బదిలీలలో గోపవరంతో పాటు మరి కొంత మంది మండలాల ఎమ్మార్వోలకు బదిలీలు వచ్చినప్పటికీ బద్వేలు తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డికి బదిలీ రాలేదు. వారి సేవలను గుర్తించి ఉన్నతాధికారులు బద్వేలులోనే సేవలందించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బద్వేలులో సేవలందిస్తూ ఉన్నప్పటికీ గత కొద్ది రోజుల క్రితం తహసీల్దారుగా పనిచేసిన చాలా మంది అధికారులకు పదోన్నతి కలిగింది. వారిలో మల్లిఖార్జున రెడ్డి ఒకరు. కానీ ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసరుగా త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు మల్లిఖార్జున రెడ్డి తెలిపారు.

# ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

అట్లూరు, జనవరి 20 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో తంబళ్ళగొంది పంచాయతీలోని సోమేశ్వరపురం గ్రామంలో గడప గడపకూ తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో గ్రామీణ ప్రాంతాలలో అనూహ్య స్పందన లభిస్తుందని, మండలంలో ఆప్యాయతగా ప్రజలందరూ పలకరించడం జరుగుతుందన్నారు. అందూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు గణాభివృద్ధి శాఖ జిల్లా అధ్యక్షులు రొండా మాధవరెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వేముల మండలంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

పులివెందుల, జనవరి 20, ప్రభాతవార్త :

వేముల మండలంలో శనివారం ఉదయం 8.15గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. **కొండాపురంలో** : మండలంలోని కొండాపురంలో 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9.00 నుండి 12.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారి ఓబులేసు తెలిపారు. కొండాపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

# ఏపి ఎన్‌జివో సంఘం బురదచల్లడం మానుకోవాలి

రాయచోటి అర్బన్.జనవరి20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎపిఎన్‌జివో సంఘం బురద జల్లుడు కార్యక్రమం ఆపకపోతే తాము అంతే స్థాయిలో స్పందించాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించిన అన్నమయ్య జిల్లా కార్యవర్గం తమ సంఘ రాష్ట్ర అద్యక్షులు కెఆర్ సూర్యనారాయణ పై వ్యక్తిగత దూషణలకు దిగడం తమ సంఘం గుర్తింపు రద్దు చేయాలన్న ఎపిఎన్‌జివో సంఘ అద్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి శివారెడ్డిపై ఏపిజిఇఎ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తను సంఘం రాష్ట్ర కార్యవర్గం కెఆర్ సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక బకాయిల అంశంపై ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ను కలవడం పట్ల ఏపిఎన్‌జివో నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏంటో తెలపాలని, ఒక రాష్ట్ర ప్రథమ పౌరుడిని మరియు ఆయన కొలువుతీరిన ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగులుగా ఏవిధంగా రూల్స్ విరుద్ధమో తెలపాలని అన్నమయ్య జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ గవర్నర్‌ను కవడం తప్పేముందని అన్నారని తెలిపారు. ప్రభుత్వ దయాదాక్షిణ్యాలతో రెండు సంవత్సరాలు ఉద్యోగ కాలాన్ని పెంచుకున్న సూర్యనారాయణ ఈ విధమైన చౌకబారు వ్యాఖ్యలు ద్వారా రుణం తీర్చుకుంటున్నారా? అని ఏపిజిఇఎ ప్రతినిధులు ప్రశ్నించారు. 62 సంవత్సరాలు పదవీ విరమణ వయస్సు పెంపు వద్దని తమ సంఘం ఇటువంటి వారి కోసమే అభ్యంతరం తెలిపిందన్నారు. ఏపిఎన్‌జివోలు వారి సంఘం భవనాలును వ్యాపార కేంద్రాలుగా మార్చేసి లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వానికి జమా ఖర్చులు సైతం చూపించకుండా పన్నులు ఎగకొడుతున్నారన్న పిర్యాదుకు నేటికి తమ సంఘం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏపిఎన్‌జివోలు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల కోసం ఏపిజిఇఎ రాష్ట్ర అద్యక్షులు సూర్యనారాయణ మరియు ప్రధానకార్యదర్శి నేతృత్వంలో చేపడుతున్న వ్యూహాత్మక రచనలను దారిమళ్లించేందుకు ఈ తరహా ప్రయత్నాలు చేస్తున్నారని అయితే తాము ఆ యొక్క వలలో చిక్కకుండా తాము నిరంతరం ఉద్యోగుల సంక్షేమం కోసమే పని చేస్తామని ఉద్యోగులు ఎవ్వరూ అయోమయానికి గురి కావద్దని ఏపిజిఇఎ ఉద్యోగులను కోరుచున్నది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా అద్యక్షులు యర్రపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్యదర్శి.జి.గురుప్రసాద్, కోశాధికారి యం.సుధాకర్‌రాజు, రెడ్డినాయక్, సాయికుమార్, సుజిత్, హరిప్రసాద్, పి.రాజు, పి.జయరామచంద్ర మరియు ఇతర కార్యకర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా : ఆరుగురు విద్యార్థులకు గాయాలు

బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :



కలసపాడు మండలం లోని పుల్లారెడ్డిపల్లె గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడి ఆరుగురు విద్యార్థులకు గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. రాజుపాలెం గ్రామానికి చెందిన విద్యార్థులు కలసపాడులోని ప్రభుత్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆటోలో వెళుతుండగా పుల్లారెడ్డిపల్లె వద్ద ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన విద్యార్థులను 108 వాహనం ద్వారా కలసపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి పోరుమామిళ్ళ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కడపకు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడా స్ఫూర్తిని చాటాలి

తెలుగుదేశం నేత జగన్‌రాజు

రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త



గెలుపోటములు సాధారణమని, క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా సానుకూల దృక్పథం ఏర్పడుతుందన్నారు. గెలుపోటములు స్వీకరించే గుణం అలవాటు అవుతుందన్నారు. క్రికెట్ పోటీల్లో సత్తా చాటడం ద్వారా భవిష్యత్తు బాగుంటుందన్నారు. క్రికెట్‌కు ఉన్న ఆదరణతో ఉన్నత శిఖరాలు చేరవచ్చు అన్నారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో క్రీడాకరులతో టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగుయువత పట్టణ అధ్యక్షులు రాముయాదవ్, ప్రధాన కార్యదర్శి సొహైల్, ఊటుకూరు సతీష్‌రాజు, మృగరాజు, విజయ్‌నాయుడు, కరిముల్లా, వినోద్‌రెడ్డి, శేషారెడ్డి, సూర్యనారాయణరాజు,ఆర్గనైజర్‌లు రాఘవ, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

నందలూరు, జనవరి 20 ప్రభాతవార్త



మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.లత కోర్టు ఆవరణంలో జాతీయ లోక్‌అదాలత్‌పై న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్‌అదాలత్ ద్వారా రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు కక్ష్యదారులు పరిష్కరించుకోవచ్చునని, దీర్ఘకాలికంగా పరిష్కారం కానటువంటి కేసులు సత్వరం పరిష్కరించేందుకు జాతీయ లోక్‌అదాలత్ ఉపయో గపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎజిపి షమివుల్లా, లాయర్లు డి.నరసింహులు, మహ్మద్‌అలీ, హెచ్.ఆనంద్‌కుమార్, శ్రీనివాసులు, సుబ్బరామయ్య, కోర్టు పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభించిన ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 20, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం చలంపాలెం గ్రామంలో క్రికెట్ ఆటల పోటీలను ముక్కా ఫౌండేషన్ సృష్టికర్త, వైసీపీ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు. అన్ని విధాలా రాయలసీమ క్రికెట్ పోటీలను క్రీడాకారులతో ప్రారంభించి అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. చలంపాలెం గ్రామస్థులు సాయివికాస్‌రెడ్డికి ఘన స్వాగతం పలికి వైభవంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆయనకు జేజేలు పలికారు. సామాజిక సేవా కార్యక్రమాలే కాకుండా ఆటల పోటీల్లో రాణిస్తూ ప్రజలకు అన్ని విధాల ఆపదలో ఉన్న వారికి ఆపద బాంధవుడిగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

–ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

వీరబల్లి.జనవరి20 ప్రభాతవార్త



ప్రజల సమస్యలు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వీరబల్లిలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న వారందరికి సంక్షేమ పథకాలు తప్పక అందుతాయని తెలిపారు. ఈ కార్యమకంలో గుర్రప్పగారిపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ అమర్‌నాధరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉదయం నుంచి సాయంకాలం వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథరెడ్డి, జిల్లా పరిషత్ సభ్యులు శివరామయ్య, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, సర ్పంచ్ విజయలక్ష్మీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ అధికారులు ఆద్వర్యంలో డ్రైవర్‌లకు మెడికల్ క్యాంప్

చిన్నమండెం.జనవరి20 ప్రభాతవార్త



చిన్నమండెం పోలీస్‌ల ఆద్వర్యంలో రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆరోగ్యశాఖ అధికారులు సహాయంతో డ్రైవర్‌లకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరగింది. ఆటో డ్రైవర్‌లకు కౌన్సిలింగ్ ఇస్తూ ప్రయాణికులు పట్ల, సమాజం పట్ల, వృద్దులు పట్ల భాద్యతతో మరియు తమ సొంత ఆరోగ్యం మరియు తమ కుటుంబాలను గుర్తుపెట్టుకుని వాహనాలకు రహదారులపై నడపాలను తెలపడం అయింది. అతివేగంతో వెళితే జరిగిన నష్టం నడిపే వారికే కాదు అవతి వారికి కూడా ఉండే అవకాశం ఉంది కాబట్టి అందరూ క్షేమంగా తమ గమ్య స్థానాలను చేర్చాలంటే రహదారి నియమాలు పాటించడం ఒక మార్గమని తెలిపారు.

# ముగిసిన శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

బద్వేలు రూరల్, జనవరి 20 ప్రభాతవార్త :



మండల పరిధిలోని నక్కల గండి సమీపంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి 19వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నుండి ప్రారంభమై శుక్రవారం ఆలయ నిర్వాహకులు శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పలు రకాల విశేష పూజలు తెల్లవారుజాము నుండే నిర్వహించారు. పలు గ్రామాల నుండి విశేష సంఖ్యలో తెల్లవారుజాము నుండే భక్తాదులందరూ తరలివచ్చి శ్రీ దప్పిలేశ్వరి అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలలో పలువురు భక్తులు పాల్గొని ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవ వేడుకలలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, సాయిబాబా ఆలయాలలో కూడా పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, ప్రముఖులు దర్శించుకొని ప్రత్యేక పూజలు, ప్రవచనలు గావించారు. అనంతరం పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, ప్రముఖులు భగవద్గీత ప్రచారకర్త రాధా మనోహర్ దాస్, బ్రహ్మంగారి మఠం వీరబ్రహ్మేంద్ర స్వామి ముని మనుమడు వీర భట్లయ్య, పీఠాధిపతి కుమారుడు గోవిందస్వామి, అక్కంపేట స్వామి నాగ విబూది లింగేశ్వర రామకృష్ణయ్య, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, అంబవరం పెద్ద దర్గా చావిడి పెద్దలు మహబూబ్ వలి, సినిమా కో డైరెక్టర్ సెల్వ విరుచిగం, అడ్వకేట్ కృష్ణ, ఏఎస్ఐ శంకర్ నాయక్, డా॥ బాలా గౌడ్‌లను సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకట సుబ్బారెడ్డి శాలువా, పూల మాలలతో సత్కరించడం జరిగింది. అనంతరం వారి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. భగవద్గీతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, గీతా సారాంశం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పలువురు ఉపన్యసించారు. కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ ఆరీఫ్ బాష, సుకుమార్, కడప రవి శంకర్, సురేంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, మంత్రి రెడ్డి, మీనాక్షి, నిమ్మకాయల రామచంద్రారెడ్డి, లక్ష్మిదేవి, భక్తులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం

బద్వేలు, జనవరి 20 ప్రభాతవార్త :



బాల్య వివాహాలు జరగడం వల్ల మాతా, శిషు మరణాలు పెరుగుతున్నాయని, బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాలలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ బద్వేలు ప్రాజెక్టు అధికారి వసంత భాయ్, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మమ్మల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించడంతో పాటు, బాల్య వివాహాలలో మాతా, శిషు మరణాలు పెరుగుతుండడంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను నిరోధిస్తే మాతా, శిషు మరణాలు తగ్గవచ్చని, బాల్య వివాహాలు జరగడం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మాతా, శిషు మరణాలు తగ్గించేందుకే ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం వల్ల అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందరని, దేశ పురోభివృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, భ్రూణ హత్యలను నివారించే విధంగా బాల్య వివాహాల వల్ల గృహ హింసను నివారించవచ్చని, గృహ హింసతో పాటు లైంగిక వేదింపులు, బాల్య వివాహాల గురించి వివరించారు. బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దాం, దేశ పురోబివృద్ధికి దోహదపడుదాం అనే నినాదాలతో విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడీ, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్‌కె, ఏఎన్ఎం, ఏడబ్ల్యుడబ్ల్యు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల సంఖ్యను పెంచి నిర్మాణాలు వేగవంతం చేయండి

పులివెందుల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న లేఔట్‌లో కూలీల సంఖ్యను పెంచి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. శనివారం మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డితో కలిసి ఆయన ఇంటి నిర్మాణ పనులను, నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజి పనులు, ఇటుకల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ బాల గంగన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:



జిల్లాలో కేంద్ర నీతి అయోగ్ బృందం పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా వైద్య అధికారుల బృందం శుక్రవారం దువ్వూరు పీహెచ్‌సీని పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి నాగరాజు, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారి శశిభూషణ్‌రెడ్డి, వ్యాధినిరోధక టీకాల అధికారిణి మల్లేశ్వరి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు జాతీయ వైద్య కార్యక్రమాలను వంద శాతం అమలు చేయాలని, అంటువ్యాధుల నియంత్రణ, గర్భవతులు, బాలికలు, చిన్న పిల్లల నమోదు, వారికి అందించే వైద్యసేవలు, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, రికార్డుల నిర్వహణ తదితర వాటిని పరిశీలించారు. అలాగే పెద్దజొన్నవరం ఆరోగ్య ఉపకేంద్రాన్ని కూడా సందర్శించారు. వీరు వస్తున్నందున వైద్యసిబ్బంది వైద్యసేవలు సక్రమంగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య ఉప అధికారి చంద్రహాసరెడ్డి, ఖాజామొహిద్దీన్, మునిరెడ్డి, ప్రసాద్, దువ్వూరు వైద్యాధికారులు డా.సమీరా, సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపి, వైసిపి ప్రభుత్వాలతో అభివృద్ధి శూన్యం

–రాయచోటి నియోజకవర్గ ఇంచార్జ్ అల్లాబకాష్

రాయచోటి టౌన్.జనవరి20 ప్రభాతవార్త



బీజేపి వైసిపి వల్ల రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని రాయచోటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అల్లాబకష్ అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశానికి బిజేపి ఒక శని గ్రహం అని, రాష్ట్రానికి వైసిపి, టిడిపి రాహుకేతువులని ఆయన విమర్శించారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా పరిశ్రమలును అమ్మేస్తున్నారని ఇక రాష్ట్రానికి వస్తే ఇసుక, మైనింగ్, గుట్కా, మారకద్రవ్యాలు, భూ కబ్జాలు ఇలా రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీలపై జరుగుతున్న దాడులను, దళితుల పైన జరుగుతున్న దాడులను అన్ని వైసిపి నాయకులే చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే సంజీవిని లాంటి ప్రత్యేక హోదాను అమలు చేసి, విభజన చట్టంలో పేర్కొనబడిన గత ఎనిమిదన్నర సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం ఓడరేవు, పోలవరం ప్రాజెక్ట్ ఇలా ఎన్నో సమస్యలను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న క్రిష్ణ, తాలూకా మహిళా ప్రెసిడెంట్ రవణమ్మ, నాగయ్య, నాగలత తదితరులు పాల్గొన్నారు.

# పొలతల క్షేత్రంలో బహిరంగ వేలం పాట

పెండ్లిమర్రి, జనవరి 20, ప్రభాతవార్త:



శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల క్షేత్రంలో గతంలో బహిరంగ వేలం నందు సరైన పాట రాక నిలిచిపోయిన తలనీలాల సేకరణ హక్కు, శివరాత్రి మూడు రోజుల టోల్‌గేట్ వసూలు హక్కులను శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో దేవాలయ శాఖ తనిఖీ అధికారి ఎస్.జనార్ధన్ పర్యవేక్షణ, పాలక మండలి, పాటదారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. మొదట ఈ టెండరు ఓపెన్ చేయగా ఎలాంటి టెండర్లు రాలేదు. తదుపరి టెండరు బాక్స్ తెరిచి ఓపెన్ చేయగా షీల్డ్ కొటేషన్లు రాలేదు. మొదట తలనీలాల హక్కునకు బహిరంగ వేలం పాట నిర్వహించగా 25 మంది ఒక్కొక్కరూ రూ.10లక్షలు ధరావతు చెల్లించి ఉన్నారు. వేలం పాటలో ఆరు మంది పాల్గొని రూ.60లక్షల నుంచి ప్రారంభమై రూ.90.19లక్షల హెచ్చు పాటతో చాగలమర్రి వాసి వెంకట నరసమ్మ వారు పాట నిలిచింది. అనంతరం శివరాత్రి మూడు రోజుల హక్కుకు గాను రూ.1.82లక్షలు హెచ్చు పాట వచ్చింది.వేలం నందు ఆలయ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి మహేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంబటి నాగమల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవీ మాతాకు విశేష పూజలు

బద్వేలు అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాలలో శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ మరియు కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో వేద పండితులు అన్నదా నం సుబ్రహ్మణ్యం మంత్రోచ్ఛరణల మధ్య వాసవీ మాతాకు తెల్లవారుజామునే అభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, సెక్రటరి గంగిశెట్టి ధనలక్ష్మీ, ట్రెజరర్ దేవతి లలితతో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో కన్యకల పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వాసవీ మాత సన్నిధిలో వడి బియ్యం కార్యక్రమాన్ని డిప్ ద్వారా పేరు వచ్చిన మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీకి పలువురు ఆర్యవైశ్య మహిళలు వడి బియ్యం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ మాతాను దర్శించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో కుప్పం శర్వాణి, చిందుకూరు సుప్రజ, గాదంశెట్టి జ్యోత్స్న, రాయవారి మహాలక్ష్మీ, తిరువీధి సుజాత, గొండ్ల సుజాత, కందుకూరి సుబ్బరత్నాలు, మదళ్ళపల్లె రత్నమ్మ, మదళ్ళపల్లె శ్రీదేవి, గుడుగుంట్ల ప్రభావతి, గొంట్లా లక్ష్మీ సుధారాణితో పాటు పలువురు మహిళలు, కమిటీ సభ్యులు

# చింతంరెడ్డి రామచంద్రారెడ్డి సేవలు అభినందనీయం

బద్వేలు అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త :



జనవరి 12వ తేదీన జరిగిన హై స్కూల్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్‌గా పదోన్నతి పొంది మేకవారిపల్లె అప్పర్ ప్రైమరీకి వెళ్తున్న సందర్భంగా గంగిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారిణి మురళీదేవి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ శివ శంకర్ రెడ్డి, అభివృద్ధి కమిటీ కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, పాఠశాల అభివృద్ధికి అధికంగా నిధులు సమీకరించిన చింతంరెడ్డి శేషారెడ్డి, పశు వైద్యాధికారులు డా॥ నరసింహారెడ్డి, డా॥ కృష్ణవేణి, ఉపాధ్యాయులు నజీం బాష, జయ సుబ్బారెడ్డి, సిఆర్‌పి శశికళ, గ్రామ పెద్దలు పోలిరెడ్డి, వెంకటరెడ్డి, కేశవ, నారాయణరెడ్డి, సుభాషిణితో పాటు పలువురు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి సేవలను కొనియాడారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేసిన చింతంరెడ్డి రామచంద్రారెడ్డి సేవలను పలువురు అభినందిస్తూ శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివానంద రెడ్డి, పలువురు యువకులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లెలో మూడు డెంగీ కేసులు

పెండ్లిమర్రి, జనవరి 21, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు సచివాలయం గోపరాజుపల్లె గ్రామంలో మూడు డెంగీ కేసులు నమోదైనందున జిల్లా మలేరియా అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెండ్లిమర్రి వారు తనిఖీ చేసి చర్యలు తీసుకున్నారు. శుక్రవారం వారు పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలలో శానిటైజేషన్ హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారి చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు డ్రై డే పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.